RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 24.03.2026 సంపుటి : 03 సంచిక : 108 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Tuesday 24.03.2026 Volume: 03 Issue 108 Pages 08 Cost 5/

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- రూ. 500 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు



4లో..

# అనర్హత పిటిషన్..

### దానం నాగేందర్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హైకోర్టు నోటీసులు





ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహే శ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట

### మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దు




2లో..

## మూసీ ప్రక్షాళన

# అత్యంత అవసరం

### రాజకీయ రంగు ఎందుకు?

- ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తాం
- తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్
- కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం
- కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నాం
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తాం
- చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తాం
- ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ
- ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడివ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాం లో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.



వివరాలు..2లో..

# హరీశ్ వర్సెస్ ఉత్తమ్

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం



- ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం
- బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు?
- దీనికి టెండర్లు పిలిచారా? నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా?
- ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీత

వివరాలు..2లో..



- హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలే
- తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి
- ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు
- సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదు
- హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్

# వార్‌కు తాత్కాలిక బ్రేక్

### 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

### ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్:** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలు వడుతున్నాయి.దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.



## పశ్చిమాసియాలో

# పరిస్థితి ఆందోళనకరం

- మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోంది
- భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోంది
- ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చింది
- ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోంది
- పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాం
- పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకం
- దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయి
- ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధా ని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్య లు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు.ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఎల్పీజీ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు.రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు.

# మూసీ ప్రక్షాళన అత్యంత అవసరం

## రాజకీయ రంగు ఎందుకు?



**ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తాం**

**తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్**

**కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం**

**కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నాం**

**రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తాం**

**చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తాం**

**ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ**

**ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడివ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.**

**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నా మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూము లను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీ హిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు

---

# హరీశ్ వర్సెస్ ఉత్తమ్

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

**●ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం● బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు? ●దీనికి టెండర్లు పిలిచారా? నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా? ●ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా?● బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీత**





**●హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలే ●తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి ●ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు ●సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదు● హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు ●పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్**

**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ అసెంబ్లీలో బియ్యం ఎగుమతులపై సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. అవన్నీ నిరాధారమైన వ్యాఖ్యలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టిపారేశారు. బియ్యం ఎగుమతుల్లో పెద్ద స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు? దీనికి టెండర్లు పిలిచారా? లేదా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా? వాటి నాణ్యత ఏమైందని నిలదీశారు.ప్రేమ్‌చంద్ అనే వ్యక్తిని సలహాదారుగా నియమించడాన్నిహరీశ్‌రావు తప్పుబట్టారు. ఒక 'ఘరానా మోసగాడిని' సలహాదారుగా ఎలా పెట్టుకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలేనని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు ఏదైనా రికమండేషన్ చేస్తే అధికారులు వినకపోతే, వెంటనే దానిని స్కామ్ అనడం ఆయనకు అలవాటని ఎద్దేవా చేశారు.తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేశామని, ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరని మంత్రి స్పష్టం చేశారు. సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదని, హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట



**మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది**

**రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దు**

**జనోదయ, జనగాం, మార్చి 23:** రైతులను అప్పుల భారీ నుండి బయటకు తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఓడిసిఎంఎస్, మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ.. మొట్ట మొదటి మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కలకు నిర్ణయించిన మద్దతు ధర 2400 ఉండగా మధ్య దళారులు మక్కలను 1600 నుండి 1700 కే కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మద్దతు లభించక పెట్టుబడి వ్యయం పెరిగిరైతులు అప్పులపాలు అవుతున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

**మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరతో మక్కలను కొనుగోలు చేస్తారని, కొనుగోలు చేసిన వారం రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయాని వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందు వ్యవసాయ శాఖ అధికారులతో నమోదు చేయించుకోవాలని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వరి మాత్రమే కాకుండా ఇతర పంటలు కూడా వేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో 3సంవత్సరాలకు సరిపడా ధాన్యం నిలువలు ఉన్నాయని అన్నారు. కాబట్టి వరి ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదని అన్నారు. కాబట్టి రైతులు వరి కాకుండా ఇతర పంటలు వేస్తేనే లాభాదాయకంగా ఉంటుందని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, మక్కలు ఆరబెట్టుకునే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నీల రాజమ్మ, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్క్ ఫెడ్, మార్కెట్, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీయే రాజ మార్గం

సిపి సన్ ప్రీత్ సింగ్

28వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్

జనోదయ, వరంగల్ క్రైమ్, మార్చి 23:

ఈ నెల 28వ తేదీ ఆదివారం జరిగే జాతీయ మెగా అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని రాజీతో సమస్యను పరిష్కరించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందనీ, ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులను సంప్రదించాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన రాంబాబు



జనోదయ, మందమర్రి మార్చి 23:

పట్టణంలోని దీపక్ నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బూర రవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మొయ్య లావణ్య ట్రస్ట్ చైర్మన్ మొయ్య రాంబాబు అండగా నిలిచారు. మృతుని పెద్దకర్మను పురస్కరించుకొని సోమవారం బాధిత కుటుంబానికి ట్రస్ట్ ద్వారా 25 కిలో బియ్యం అందచేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మొయ్య రాంబాబు మాట్లాడుతూ పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కో చైర్మన్ సముద్రాల శ్రీనివాస్, సభ్యులు సారయ్య, లింగమూర్తి, మల్లేష్, ప్రసాద్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

జనోదయ, మందమర్రి మార్చి 23:

ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ విధులకు దీర్ఘకాలికంగా గైర్హాజర్ అవుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఏరియా డిజిఎమ్ (పర్సనల్) అశోక్ సూచించారు. జిఎం కార్యాలయంలో సోమవారం ఏరియాలోని సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్ అసిస్టెంట్లు, డీలింగ్ క్లర్కులతో నిర్వహించిన సమావేశంలో దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజర్ అవుతున్న ఉద్యోగుల స్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2025 వరకు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగుల పరిస్థితిని ఈ సమావేశంలో చర్చించారు. అంతే కాకుండా 2022 సం,, నుండి పెండింగ్ లో ఉన్న క్రమశిక్షణా కేసుల ప్రస్తుత స్థితిని ఆయన సమీక్షించారు. విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులపై తీసుకుంటున్న చర్యలలో ఎటువంటి జాప్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. దీర్ఘకాలి కంగా విధులకు దూరంగా ఉంటున్న ఉద్యోగులకు వెల్ఫేర్ ఆఫీసర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వ హించి, వారి సమస్యలను విశ్లేషించి విధుల్లో చేరేలా ప్రోత్సహించాలని సూచించా రు. క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వైడిఎఎంఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేయాలని డీలింగ్ క్లర్కులను, అసిస్టెంట్లను ఆదేశించారు. డిజిటల్ రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని హెచ్చ రించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక గైర్హాజరీ వల్ల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత దెబ్బతినకుండా, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగ తిన పరిష్కరించి తుది నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంస్థ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వంశీ, ఆఫీస్ సూప రింటెండెంట్ రాజ లింగు, అన్ని గనుల సంక్షేమాధి కారులు, సంబంధిత విభాగాల అధికారులు, పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్న రైతులు



జనోదయ, మంథని:

మంథని మండలంలో పత్తికి ప్రత్యామ్నాయంగా 100 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారి నవ్య తెలిపారు. అలాగే ఈ రబీ సీజన్లో 19 వేల ఎకరాల్లో వరి ధాన్యం పండిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం రబీకి సమృద్ధిగా సాగు నీరు లభించడంతో వరి విస్తీర్ణం పెరిగిందని అన్నారు. మండలంలోని ఆరెంద, వెంకటాపూర్ గ్రామాల్లో ఐదు నుంచి ఆరు ఎకరాల్లో కూరగాయల సాగు చేస్తున్నారని వెల్లడించారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

-మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 23

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం హంటర్ రోడ్డు లోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరి రాజశేఖర్, ముదుసు నరసింహ, పస్తం యాదగిరి, పత్రి సుభాష్, పత్రి రాజపోశాలు, పసులాది మల్లయ్య, భూక్య శంకర్, జంగం రాజు, వీరాచారి, అశోక చారి, ఎండి సలీం, ఎస్.కె అఫ్జల్, సౌరం కళ్యాణ్, రాపర్తి శ్రీను, బొమ్మకంటి సుధాకర్, కేతిరి సమ్మక్క, రంగరాజు విజయ, నాగరబోయిన మాధవి, గుమలాపురం హైమావతి, గంద్రకోటి లక్ష్మి, రాధిక, రాజు, సౌరం అజయ్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టం

# గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్

జనోదయ,హనుమకొండ, మార్చి 23:

జిల్లా కలెక్టరేట్‌లో బాల్య వివాహాల నిరోధక చట్టం-2006కు సంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్కరించారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో, మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా "బేటీ బచావో -- బేటీ పఢావో" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక అధికారులుగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ/సబ్ కలెక్టర్, ప్రాజెక్టు స్థాయిలో సీడీపీవో, మండల స్థాయిలో తహశీల్దార్, సెక్టార్ స్థాయిలో ఐసీడీఎస్ సూపర్వైజర్, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి సీఎం పీవోగా వ్యవహరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, డీఆర్డీఓ శ్రీను, పరకాల, హనుమకొండ ఆర్డీఓలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, డీఎం హెచ్వో డాక్టర్ అప్పయ్య, డీడబ్ల్యూటి విశ్వజ, జీఈసీఓ సునీత, ఈఓ సింధు రాణి, మిషన్ కోఆర్డినేటర్లు కళ్యాణి, పావని తదితరులు పాల్గొన్నారు.



## కుంభమేళా తరహాలో

# గోదావరి పుష్కరాలు

●రూ. 500 కోట్లు కేటాయింపు

●మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు



**జనోదయ, మంథని:**

పన్నెండేళ్లకు ఒకసారి అత్యంత పవిత్రంగా జరిగే గోదావరి పుష్కరాలు తెలంగాణలో 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరగనున్నాయి. పెద్దపల్లి జిల్లాలో ధర్మపురి, గోదావరిఖని, మంథని, మంథని నియోజకవర్గంలో కాళేశ్వరంలో పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈరోజుల్లో సుమారు 8 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా 'కుంభమేళా' తరహాలో పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.ఈ పుష్కరాల నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని తెలంగాణ ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.ఈ పుష్కరాల నిర్వహణ, రోడ్ల విస్తరణ, కొత్త ఘాట్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మంత్రి డి.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక క్యాబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, భద్రత,రద్దీ నియంత్రణ కోసం ఆధునిక సాంకేతి కతను వినియోగించేందుకు చర్యలు తీసుకుంటోంది.తెలంగాణను ఆధ్యాత్మికంగా పర్యాట రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. దేవాదాయ శాఖ తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థతో కలిసి రాష్ట్రంలో



తొమ్మిది కొత్త పవిత్ర యాత్రా సర్క్యూట్లను ప్రారంభించింది.ఈ యాత్రా సర్క్యూట్ల ద్వారా భక్తులకు వసతి సదుపాయాలు, ప్రత్యేక దర్శనం, పర్యాటక సౌకర్యాలు ఏర్పాటు చేశమని మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

## బీసీలకు బడ్జెట్‌లో మొండి చేయి

**పులి రజనీకాంత్**



**జనోదయ, హనుమకొండ, మార్చి 23:**
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలు, మైనార్టీలకు బడ్జెట్ లో మొండి చేయి చూపిందని బిఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 10 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మచిలీబజార్ నందు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీ ప్రకారం 60 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందే అని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీసీ పక్షాన బీఆర్ఎస్ పార్టీ, బీసీ ప్రజా సంఘాలు పోరాడుతాయి అని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉడుతల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖాజా,మహిళా నాయకురాలు వలస ప్రమీల, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సంపతి రఘు, సోషల్ మీడియా ఇన్చార్జ్ వంగ రాము, డివిజన్ బీసీ నాయకులు భయ్యా శోభన్, పులి రవీందర్ పులి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### జడ్‌పీహెచ్‌ఎస్ బూరుగుపల్లిలో

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**జనోదయ : గంగాధర మార్చి 23:**

గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ్ కేంద్ర ప్రభుత్వ వైద్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థుల కంటి ఆరోగ్యాన్ని పరిశీలించి అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో డా. సురేష్, డా. ప్రతిభ, పీఎంఈ. సురేష్, ఫార్మసీ ఆఫీసర్ కె. రాజశేఖర్, ఎన్ఎం, స్వప్న పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. వై. మల్లికార్జున్, ఇతర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని వైద్య బృందానికి సహకరించారు. విద్యార్థులు కూడా పరీక్షల్లో పాల్గొని తమ కంటి ఆరోగ్యంపై అవగాహన పొందారు.

## బుగ్గ దేవాలయంలో

# శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లు

### ఈవో గుర్రాల బాపురెడ్డి

**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 23:**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు దేవస్థానం ఈవో గుర్రాల బాపురెడ్డి సోమవారం తెలిపారు. శ్రీరామనవమి వేడుకల్లో వచ్చే భక్తులకు కాసిపేట మండలం కొండాపూర్ యాప కు చెందిన అప్పాల లక్ష్మీ చంద్రశేఖర్ దంపతులు అన్నప్రసాదన వితరణకు ఆర్థికంగా విరాళం అందించినట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సహకరించే భక్తులు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు గానీ, దేవాదాయ శాఖ సిబ్బందిని గాని సంప్రదించాలని కోరారు. ధన రూపేనా, వస్తు రూపేనా విరాళాలు అందించే భక్తులు దేవాదాయ



, ధర్మాదాయశాఖ సిబ్బంది నుండి తగిన రసీదు పొందాలని సూచించారు. దేవాదాయ , ధర్మాదాయశాఖకు సంబంధం లేని వ్యక్తులకు ఎలాంటి విరాళాలు అందించవద్దని కోరారు. మరిన్ని వివరాలకు 9493003495, 9866583163 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఈవో బాపురెడ్డి కోరారు.

## పుల్లూరి లక్ష్మణ్‌కు ఘన సన్మానం



**జనోదయ, మందమర్రి మార్చి 23:**
జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పట్టణానికి చెందిన పుల్లూరి లక్ష్మణ్ ను పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో, చెన్నూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, యూత్ కాంగ్రెస్ చెన్నూరు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నీరటి వెంకటేష్. మండల సెక్రెటరీ సయ్యద్ సహజ్, నాయకులు ముదారపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్, ధనక్, సూరజ్, రాజేష్, నరేష్, రామసాని సురేందర్,చలుమల మహేష్,అక్షయ్,జక్కుల తిరుపతి పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ?

**-ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు? లోక్ సభలో ప్రశ్నించిన -వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ)**

తెలంగాణలోని ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థితిగతులు, వాటి ఆధునీకరణ అవసరంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా వరంగల్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణలో పనిచేస్తున్న ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, శిక్షణార్థుల నమోదు వివరాలను వెల్లడించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక రంగాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నారా.. అనే అంశంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి రంగాల్లో శిక్షణ విస్తరణపై చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లపై కూడా వివరాలు తెలియజేయాలన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి కేంద్ర సహాయక శాఖా మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ.. రాష్ట్రంలో 301 ఐటీఐలు పనిచేస్తున్నాయని, అందులో వరంగల్‌లో 30 ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మంది శిక్షణ పొందగా, వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కీలక అంశమైన కొత్త ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థాపనపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్రం స్పష్టం చేసింది. వరంగల్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతానికి కేంద్రం నుంచి సరైన మద్దతు లభించడం లేదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. పీఎం-సేతు



పథకం ద్వారా ఐటీఐల అభివృద్ధి జరుగుతోందని కేంద్రం చెప్పినా, రాష్ట్రానికి కొత్త సంస్థలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించడంలో కేంద్రం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# గంగాధర జెడ్పీహెచ్ఎస్‌లో బాలికలకు సైకిళ్ల పంపిణీ

**జనోదయ : గంగాధర మార్చి 23:**



గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ (వౌఐడబ్ల్యూ) సంస్థ సహకారంతో విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ 14 మంది నిరుపేద బాలికలకు సైకిళ్లు అందజేసింది. గతంలో కూడా ఈ సంస్థ పాఠశాలకు కుట్టుమిషన్లు, క్రీడా సామగ్రి వంటి పలు సహాయాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. అనితా కుమారి మాట్లాడుతూ, ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఏ. జమున రాణి అనేక సందర్భాల్లో పాఠశాలకు సహాయ సహకారాలు అందజేస్తూ బాలికల విద్యను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. సంస్థ సెక్రటరీ జమున రాణి మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండి ఎదగాలని, ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. బాలికలు ఉన్నత ఆశయాలు పెట్టుకుని వాటి సాధన కోసం కష్టపడాలని, అవసరమైన సహాయం తమ సంస్థ తరఫున అందిస్తామని తెలిపారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ మాట్లాడుతూ బాలికలు ధైర్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు సహాయం అందిస్తున్న జమున రాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదు

## ఇరాన్ వెల్లడి



**టెహ్రాన్:** ఇరాన్‌తో రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతున్నాయని, దీంతో ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేయాలని తన బలగాలను ఆదేశించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై టెహ్రాన్ స్పందించింది. అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని స్పష్టం చేసింది. తమ ఇంధన సంస్థలపై ఎలాంటి దాడులు చేసినా శత్రువుల ఇంధన వనరులపై దాడి చేస్తామని టెహ్రాన్ గట్టి హెచ్చరిక చేసినట్లు తెలిపింది. దీంతో ఇరాన్ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందనే భయంతోనే ట్రంప్ వెనక్కి తగ్గారని ప్రభుత్వ మీడియా పేర్కొంది. ట్రంప్ మాటలను పూర్తిగా నమ్మలేమని, దాడుల వాయిదా పేరుతో సమయం చూసి దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నారని వ్యాఖ్యానించింది. ట్రంప్ యుద్ధ విరమణ ప్రకటనపై ఇజ్రాయెల్ సైతం స్పందించింది. యుద్ధ విరమణ అమెరికాకే పరిమితమని పేర్కొంది. తాము యుద్ధాన్ని విరమించలేదని తెలిపింది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో ప్రపంచదేశాల్లో ఇంధన సంక్షోభ పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో ట్రంప్ ఇరాన్‌కు 48 గంటల డెడ్‌లైన్ విధించారు. గడువులోగా హోర్ముజ్ జలసంధిని తెరవాలని, లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు మంగళవారంతో ముగియడంతో ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తాజా పోస్ట్ పెట్టారు. ఇరాన్‌తో చర్చలు ఫలప్రదంగా సాగుతున్నందున 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, ఫలితంపై ఆధారపడి కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

### పట్టణ అభివృద్ధికి

# సహకరించాలి

**-మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు-**



**జనోదయ, మందమర్రి మార్చి 23:**

పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులు, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వాణిజ్య పన్నులు మార్చి 31, 2026 లోపు చెల్లించి, పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ప్రకటనలో కోరారు. పన్నులు చెల్లించని వారిపై తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 100(2) ప్రకారం ప్రతి నెల 2 శాతం వడ్డీ పై వడ్డీ పడి భారం పడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తి(ఇంటి పన్ను)పన్నులు, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వాణిజ్య పన్నులను తమ వద్దకు వస్తున్నటువంటి బిల్ కలెక్టర్లకు, వార్డు అధికారికి చెల్లించగలరని సూచించారు. లేనిపక్షంలో తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 87 ప్రకారం వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందన్నారు.

### గంగాధర కేడీసీసీ బ్యాంక్ సీఈఓ, బ్రాంచ్ మేనేజర్‌పై

# చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కు రైతుల వినతి**

**జనోదయ : గంగాధర మార్చి 23 :**

కరీంనగర్ జిల్లాలోని గంగాధర కేడీసీసీ బ్యాంక్ సీఈఓతో పాటు గంగాధర బ్రాంచ్ మేనేజర్ అమితా రాణి రైతుల పట్ల అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని గంగాధర మండల రైతులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, గంగాధర కేడీసీసీ బ్యాంకులో లోన్లు తీసుకున్న కొంతమంది రైతులపై అధికారులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంవత్సరానికి ఒకసారి మాత్రమే చెల్లించాల్సిన వడ్డీని బలవంతంగా ఆరు నెలలకు ఒకసారి వసూలు చేస్తూ చక్రవడ్డీ విధించేలా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పంట రాకముందే లోన్ల వసూళ్ల పేరుతో రైతులను ఒత్తిడికి గురిచేస్తూ, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని గంగాధర మండలానికి చెందిన రైతులు సుమారు వంద మంది సంతకాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### మంథని బాలికల జూనియర్ కళాశాల

# ప్రిన్సిపాల్‌గా బాలోజీ



**జనోదయ, మంథని :** మంథని ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాలోజీ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ ప్రభుత్వ బాలుర కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్న బాలోజీ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. ఇప్పటి వరకు ఇన్చార్జిగా మంథని బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఉషా కొనసాగారు. ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## గిగ్ కార్మికుల సంక్షేమం, న్యాయవాదుల రక్షణ

# బిల్లులకు ఆమోదం



**అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ప్రభ్వుత్వం అమోదం తెలిపింది. విద్వేష పూరిత ప్రసంగాల నిరోధక బిల్లు, గిగ్ కార్మికుల సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలానే.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది.తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు, కుల గణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదించింది. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పన కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.**

**విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు ఉద్దేశించిన రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. మంత్రివర్గం ఉప సంఘం సభ్యులుగా దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎంపికయ్యారు.**



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ప్రభ్వుత్వం అమోదం తెలిపింది. విద్వేష పూరిత ప్రసంగాల నిరోధక బిల్లు, గిగ్ కార్మికుల సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలానే.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది.తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు, కుల గణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదించింది. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పన కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

1. విద్వేషపూరిత ప్రసంగాలు.. విద్వేష పూరిత నేరాల నిరోధక బిల్లు (తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్ ప్రివెన్షన్ బిల్లు 2026) ను మంత్రివర్గం ఆమోదించింది. మత సామరస్యాన్ని భంగం కలిగించే పోస్టులు, అల్లర్లు ఘర్షణలు ప్రేరేపించే ప్రసంగాలను కట్టడి చేసేందుకు ఈ బిల్లును రూపొందించారు.

2. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం.. భద్రత కోసం రూపొందించిన "తెలంగాణ ప్లాట్ ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్ , సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ ) యాక్ట్ , 2026" బిల్లును ఆమోదించిన కేబినెట్. రాష్ట్రంలో దాదాపు 4.2 లక్షల మంది గిగ్ వర్కర్స్, ప్లాట్ ఫారం బేస్డ్ వర్కర్స్ ఉన్నారు. కొత్త బిల్లు ప్రకారం వర్కర్స్ రిజిస్ట్రేషన్ తో పాటు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు, సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తారు. ఈ బిల్లు ప్రకారం.. గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు, సామాజిక భద్రత లభించడంతో పాటు వారి సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయడంతో వారి హక్కులకు రక్షణ లభిస్తుంది. గతంలో మంత్రివర్గం ఆమోదించిన బిల్లును ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన సోషల్ సెక్యూరిటీ కోడ్‌కు అనుగుణంగా స్వల్ప మార్పులతో కేబినెట్ ఆమోదించింది.

3. హైదరాబాద్‌లో ప్రస్తుతం 69 కిలోమీటర్ల విస్తరించిన మెట్రో వ్యవస్థను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి స్వాధీనం చేసుకునే చర్యలు వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లను ఎల్ అండ్ టీకి చెల్లించి ఫేజ్ 1 ప్రాజెక్టు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని ఇప్పటికే సబ్ కమిటీ నివేదికను సమర్పించింది. ప్రభుత్వం తరపున ఈ నిధుల చెల్లింపులు, లావాదేవీల బాధ్యతను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కు అప్పగించింది.

4. తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయవాదుల పై జరుగుతున్న దాడుల ఘటనలను కట్టడి చేసేందుకు, న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ఈ బిల్లు రూపొందించారు. గతంలో జరిగిన అడ్వకేట్ దంపతులు వామనరావు, హత్యల నేపథ్యంలో న్యాయవాదులకు రక్షణ, తగిన భద్రత కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

5. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఈ నివేదిక తయారు చేశారు. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను కేబినెట్ చర్చించింది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించే బాధ్యతను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించింది.

6. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు ఉద్దేశించిన రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమో దం. మంత్రివర్గం ఉప సంఘం సభ్యులుగా దామోదర రాజనరసింహ, దుద్ది ళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎంపికయ్యారు.

7. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల వేతనాల నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు ఏది తక్కువైతే ఆ మొత్తం వేతనాల నుంచి పరిహరించి తల్లిదండ్రులకు అందజేసే తల్లిదండ్రుల మద్దతు బిల్లును ఆమోదించిన క్యాబినెట్.

---

### ఇకపై ఎన్ని వాహనాలు కొన్నా

# 2 శాతం అదనపు ట్యాక్స్ ఉండదు



**ఇకపై రెండు, అంతకంటే ఎక్కువ వాహనాలు ఒకే వ్యక్తి కొనుగోలు చేసినా 2 శాతం అదనపు పన్ను ఉండదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని వాహనాలు కొనుగోలు చేసినా అదనపు పన్ను ఉండదని స్పష్టం చేశారు.**

**వాహన్ పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్ , మార్చి 23:**

ఇకపై రెండు, అంతకంటే ఎక్కువ వాహనాలు ఒకే వ్యక్తి కొనుగోలు చేసినా 2 శాతం అదనపు పన్ను ఉండదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని వాహనాలు కొనుగోలు చేసినా అదనపు పన్ను ఉండదని స్పష్టం చేశారు. బేగంపేటలోని వరుణ్ మోటార్స్ భవనంలో వాహన్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పరివాహన్ పోర్టల్‌లో చేరడం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమన్నారు. 2016లో వాహన్ అందుబాటులోకి రాగా తెలంగాణ ఇప్పుడు చేరిందన్నారు. వాహన్‌తో అన్ని వివరాలు కేంద్ర మంత్రిత్వ శాఖ డేటా బేస్‌లోకి వెళ్తాయని, దీంతో సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని చెప్పారు. ఆర్టీసీ విలీనం, సంఘాల గుర్తింపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

---

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ముగ్గురు అరెస్ట్ నలుగురు పరారీ**

**నగదు,మొబైల్ ఫోన్లు, బైకులు స్వాధీనం**

**జనోదయ :**

**చెన్నూరు ఆర్ సి**



కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో సోమ వారం కోటపల్లి ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి రాంపూర్ శివారులో తనిఖీలు చేపట్టగా, అక్కడ ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోయారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి నగదు రూ.4,050/-,మొబైల్ ఫోన్లు 04,ద్విచక్ర వాహనాలు 03 స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు జనగాం మల్లేష్, మనుమల్ల అనిల్,గోగు నాగరాజు.పరారీలో ఉన్న నిందితులు గోగు రాజేందర్,గోగు సత్తన్న, కుంతి పోషం, మనుమల్ల వినోద్‌గా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ,పోలీస్ ఉన్నతాధి, కారుల ఆదేశాల మేరకు మండలంలో అక్రమ మరియు అ సాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడిలో కోటపల్లి హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు,టీజీఎస్పీ కానిస్టేబుళ్లు రాంప్రసాద్, సతీష్, సందీప్,రాజ్‌కుమార్,నరేష్ పాల్గొన్నారు.